RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
MAHI NEWS
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 09, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- ఆదివారం - 12 - ఏప్రిల్ - 2026
published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను
మహి న్యూస్
ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
-: సంప్రదించండి :-
9059585898

# పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

## 'జు3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమం

- ★గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి
- ★క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి
- ★'క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం
- ★టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు... క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు
- ★గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు



అమరావతి: ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా మిగతా..2లో

# జగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సమాధానమిస్తుంది: సీఎం చంద్రబాబు



అమరావతి: పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. "జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...!




ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం

శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు





# జగన్ పేరులో 'గన్' ఉంది, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉంది

- "ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?
- పులివెందులకు 'అవి గొడ్డలి' అని పేరు పెట్టండి: షర్మిల సెటైర్
- జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల

2లో

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత




- కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తాం
- పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై చర్చా
- స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తా
- కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదు

# అందమైన ముసుగులో చేస్తున్న మోసం

## వారిని ఎలా గెంటేశారో అందరికీ తెలుసు

- ★బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది
- ★లోక్‌సభ సీట్ల పెంపుతో రాష్ట్రాల మధ్య వివక్ష అంతరాలు పెరుగుతాయి
- ★ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు
- ★అప్పుడు బండి, కిషన్‌రెడ్డిలకు చప్రాసీ పదవి కూడా దొరకదు



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'గతంలో బీఆర్ఎస్‌లో సీనియర్లుగా ఉన్న ఆలె నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య, ఈటల రాజేందర్, విజయశాంతి లాంటి మిగతా..2లో

# హర్మూజ్‌లో కొత్త చిక్కు

: సీమైన్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో.. ఇరాన్‌కు తెలియదట!




పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హర్మూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు

ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..!

ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ మిగతా..2లో

# మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనం

- బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు
- బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం
- చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు
- బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోంది



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు మిగతా..2లో




# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు
- సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు
- సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటన
- తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం




# పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

- మోదీ, రాహుల్ గాంధీ సంభాషణ..!
- దేశ రాజకీయాల్లో ఉప్పు-నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి
- ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం




# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని
- ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయం
- మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మిగతా..2లో

# శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!

డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపన




అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి

ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన

# ప్లాన్ బీ లేదు.. ఇరాన్‌తో చర్చలకు ముందు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు




ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం

పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు

"వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదు" అని స్పష్టం

# పూలే సేవలు ఆదర్శం...

## మండపేట శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి...



మండపేట, మహిన్యూస్, ఏప్రిల్ 11: పూలే సేవలు ఈతరం యువతకు ఆదర్శమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు బండి గోవిందు ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్థానిక పెద్ద కాల్వ వద్ద ఉన్న పూలే విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఈ దేశం ఎప్పటికీ మరువలేదన్నారు. స్త్రీ విద్యకు పునాది వేశారని కొనియాడారు. 1848లో భారతదేశంలోనే మొదటి బాలికల పాఠశాలను పూణేలో భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి ప్రారంభించారని చెప్పారు. అప్పట్లో ఆడపిల్లలకు చదువు చెప్పడం మహాపాపం అనుకునే రోజుల్లో ఇది విప్లవమన్నారు. అంటరానితనంపై పోరాటం చేశారని పేర్కొన్నారు. సత్యశోధక సమాజ్ స్థాపించి కులవ్యవస్థను, మూఢనమ్మకాలను ఎదిరించారనీ పేర్కొన్నారు. దళితులు, అణగారిన వర్గాలకు గౌరవం దక్కాలని పోరాడారన్నారు. అనాథ బాలలకు ఆశ్రయం ఇచ్చారన్నారు. వితంతువుల పిల్లల కోసం 1854లో బాలహత్య ప్రతిబంధక గృహం పెట్టారన్నారు. సమాజం వెలివేసిన వాళ్లకు అండగా నిలబడ్డారన్నారు. బ్రిటిష్ వాళ్లు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలబడి గులాంగిరి లాంటి పుస్తకాలు రాశారన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే త్యాగం కూడా అంతే గొప్పదన్నారు. పిల్లలకు చదువు చెప్పడానికి వెళుతుంటే పేడ, రాళ్లు వేసినా వెనక్కి తగ్గలేదన్నారు. అందుకే పూలే దంపతులను సామాజిక విప్లవ పితామహులు అంటారన్నారు. విద్య, సమానత్వం కోసం వారు వేసిన బాటలోనే నడుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం





తాళ్లరేవు మండలం, మహి న్యూస్, ఏప్రిల్. 11.: కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకర పాలెం గ్రామంలో కొలువైన శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి తీర్థ మహోత్సవం మంగళవారం సందర్భంగా శనివారం రాత్రి శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం మరియు కాపు సంఘం ఆధ్వర్యంలో కనులు పండుగ గా.... జాతర మహోత్సవం కొనసాగింది గరగ నృత్యాలు,, బుట్ట బొమ్మలు,, శక్తి వేషాలు ,, సాంప్రదాయ నృత్యాలు తో పురవీధులలో జాగారం కొనసాగింది ఈకార్యక్రమంలో కాపుల పాలెం గ్రామ పెద్దలు, మరియు పరిసర ప్రాంత ప్రజలు, యువత.. శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి -ఎస్సై.తిరుపాల్ నాయక్




పులివెందుల / వేంపల్లె మహి న్యూస్ ఏప్రిల్ 11: వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై.తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై.తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి'లో అవినీతి కంపు

## రూ.17.70 లక్షలు అవినీతి జరిగినట్లు ప్రజావేధికలో వెల్లడి.

## ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్ పై క్రమశిక్షణ చర్యలు.




గాలివీడు:ఏప్రిల్11(మహి న్యూస్): మండలంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భారీగా అక్రమాలు జరిగాయి. రూ.17.70 లక్షల నిధులను ఉపాధి హామీ సిబ్బంది పక్కదారి పట్టించి అవినీతికి పాల్పడినట్లుగా ఆడిట్ టీమ్ నిర్ధారించింది.స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం డ్వామా పీడీ వెంకతరత్నం అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం 17 గ్రామ పంచాయతీల్లో సం.2024 ఏప్రిల్ 1 నుండి సం.2025 మార్చి 31 వరకు జరిగిన పనులకు సంబంధించి జరిగిన అక్రమాలను ప్రజావేదికలో వెల్లడించింది.అందులో భాగంగా గ్రామాల వారిగా అరవీడు- (రూ.56857), గోరాన్ చెరువు (రూ.195507), గరుగుపల్లి (రూ.95503),తలముడిం (రూ.68743), తూముకుంట(రూ.46420), పూలికుంట(రూ.226450), గుండ్లచెరువు(రూ.458891), నూలివీడు(రూ.3902), గాలివీడు (రూ.1000),పేరంపల్లి (రూ.9229), కొర్లకుంట(రూ.186956), సీసీ పల్లె(రూ.34844), గోపనపల్లె (రూ.6077),పందికుంట (రూ.254188), బొరెడ్డిగారిపల్లి (రూ.112840),ఎగువగొట్టివీడు(రూ.12051)అవినీతి జరిగినట్లుగా నిర్ధారించారు.ప్రధానంగా కూలీల సంతకాల్లో వ్యత్యాసాలు ,పనుల కొలతల్లో తేడాలు భారీగా బయటపడ్డాయి. నిబంధనలకు తూట్లు పొడిచి అడ్డగోలుగా చెల్లింపులు జరిపారు. ప్రజావేదికలో అక్రమాలపై అధికారులు ప్రశ్నిస్తుంటే ఉపాధి ఉద్యోగులు నీళ్ల నమిలారు. నిబంధనలకు విరుద్ధంగా పేమెంట్లు జరగడంపై అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో రూ.17,29,774 అవినీతి జరుగగా, పీఆర్ ఇంజనీరింగ్ విభాగంలో 40,289 అవినీతి జరిగినట్లుగా నిర్ధారించారు. మొత్తం రూ.17,70,063 కాగా అందులో రూ.55,000 రికవరీ జరిగిందన్నారు.ఈ వ్యవహారంలో టెక్నికల్ అసిస్టెంట్లు రత్నకుమార్, ఖాదర్ భాషా, కంప్యూటర్ ఆపరేటర్ మణి కుమార్ పై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లుగా అధికారులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏపీడీ మధుబాబు,ఎస్ఆర్పీ సూర్య,అంబున్స్ మెన్ శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.



# గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు






రాజంపేట. మహిన్యూస్. ఏప్రిల్:11: రాజంపేట పట్టణం నియోజకవర్గ పార్టీ కార్యాలయం రాజంపేట. స్వతంత్రం రాకముందే సామాజిక సమస్యలపై తిరుగుబాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారిని స్ఫూర్తిగా తీసుకొని,వారి ఆశయాల సాధనకు,వారి అడుగుజాడల్లో నడవాలని చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నాగరికత లేని రోజుల్లోనే జ్యోతిరావు పూలే గారు జీవితమంతా బలహీన వర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఆనాడు స్త్రీలకు స్వేచ్ఛ ఉండేది కాదని,తరతరాలుగా అణిచివేతకు గురయ్యారన్నారు.స్త్రీలు కూడా చదువుకుంటే పురుషులతో సమానంగా రాణించగలరని ఆ రోజుల్లో బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత జ్యోతిరావు పూలేదేనని చమర్తి జగన్ మోహన్ రాజు కొనియాడారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయులు జ్యోతిరావు పూలే అని,అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం యనలేని కృషి చేశారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహిళల పట్ల మర్యాదగా మసలు కోవాలి

## పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య




పోరుమామిళ్ల. మహిన్యూస్. ఏప్రిల్:11: ఇటీవల ఆర్కే రాధాకృష్ణ వైఎస్సార్సీపీ కుటుంబాలకు చెందిన మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో విమర్శలు అనేవి కేవలం ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపైనే ఉండాలి తప్ప, ఇంట్లోని మహిళలను రాజకీయంలోకి లాగి వారిని కించపరచడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. విలేకరులైనా, రాజకీయ నాయకులైనా ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే, సమాజంలో స్త్రీలకు ఇచ్చే గౌరవానికి భంగం కలగకుండా మాట్లాడటం కనీస ధర్మమని ఆయన గుర్తు చేశారు. స్త్రీ అంటే ఒక శక్తి అని, ప్రతి ఇంట్లో వెలుగు నింపే తల్లి, చెల్లి, భార్య రూపంలో ఉన్న ఆడబిడ్డలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో భాగమని లక్ష్మయ్య కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత కక్షల కోసం మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం లేదా వారిని అవమానపరిచే విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, అలాంటి ధోరణిని సమాజంలో ఎవరూ అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. నాయకులు తమ మేధస్సును అభివృద్ధి పనుల గురించి చర్చించడానికి, ప్రజా సంక్షేమానికి కొత్త దారులు వెతకడానికి ఉపయోగించాలే తప్ప, ఎదుటివారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ హననం చేయడానికి కాదని హితవు పలికారు. స్త్రీలను గౌరవించిన చోటే అభివృద్ధి ఉంటుందని, ఇకనైనా మహిళల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మైదుకూరులో బి.ఎస్.పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు

## బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప




మైదుకూరు. మహిన్యూస్. ఏప్రిల్:11: కడప జిల్లామైదుకూరు నియోజవర్గం లోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు " భారతదేశం లోనే మొట్ట మొదటి సామాజిక విప్లవ యోధులు, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆ మహనీయుని 199 వ జయంతి సభ జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి. యస్. పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప జిల్లా జిల్లా ఇన్చార్జులు డీస్ జయరాం సి బాలచంద్ర హాజరై వారు మాట్లాడుతూ "విద్య లేనిదే వివేకంలేదు, వివేకంలేనిదే ప్రగతిలేదు, ప్రగతిలేకనే దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందడంలేదని, వీటన్నిటికీ కారణం అవిద్యయే అని ముందుగా తమ పడక గదినే పాఠశాలగా మార్చి తన భార్య శ్రీమతి సావిత్రి బాయి గారికి చదువునేర్పి భార్యద్వారా భారతమహిళా లోకానికి " అక్షరం అందించి " వెలుగులు నింపిన మహానుబావులు "మహాత్మ జ్యోతిబా పూలే గారని, మనువాదులకు, పెత్తం దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, అంటరానితనాన్ని ఖండించి, బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధికై అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు, సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపమాపడానికి, మహిళల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని ధారపోసిన విప్లవ వీరుడు మహా నాయకుడు "శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే" గారని,వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా నాయకురాలు రమాదేవి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

## రాజంపేట ఏ.ఎస్.పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే హెచ్చరిక



రాజంపేట. మహిన్యూస్. ఏప్రిల్:11: వై.ఎస్.ఆర్ కడప జిల్లా. రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని రాజంపేట ఏ.ఎస్.పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే రౌడీషీటర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారి ఆదేశాల మేరకు మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, చెడు ప్రవర్తన కల్గిన వారికి శుక్రవారం రాజంపేట ఎ.ఎస్పీ కార్యాలయం లో కౌన్సిలింగ్ నిర్వహించారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను ప్రభావితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. పద్దతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదుచేస్తామన్నారు. అనంతరం రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ నిమిత్తం తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు. కార్యక్రమం లో మన్నూరు సి.ఐ లింగప్ప, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావ్ పులే

## రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి



రాజంపేట.మహిన్యూస్. ఏప్రిల్:11: రాజంపేట పట్టణం మున్సిపల్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజ కోసం పోరాడిన బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలేని ఆయన అన్నారు కుల లింగ వివక్షకు తావు లేకుండా విద్యా, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని ప్రతి ఒక్కరు కూడా మహాత్మా గాంధీ పూలే ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకోవాలని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కన్వీనర్ వడ్డే రమణ, రాజంపేట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కృష్ణారావు యాదవ్, బీసీ నాయకులు విశ్రాంత ఆర్డీవో ఈశ్వరయ్య, గోవిందు బాలకృష్ణ, చికెన్ శీను, సుబ్రమణ్యం, మున్నాఫ్, శ్రీహరి, కిషోర్, నాగరాజు, ధర్మయ్య, పార్టీ నాయకులు డీలర్ సుబ్బరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, దండు గోపి, శివకుమార్ రాజు,పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# ఘనంగా దుర్గమ్మతల్లి తిరుణాల



గాలివీడు:ఏప్రిల్ 11(మహి న్యూస్): మండలంలోని గుండ్లచెరువు గ్రామంలో వెలసిన దుర్గమ్మతల్లి తిరుణాల శనివారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. అలంకరించిన చాందినీబండ్లు, కోలాటాలు, చక్కభజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.అదేవిధంగా, ఆదివారం ఉదయం మహిళలు బోనాల రూపంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోనున్నారు. తిరుణాల సందర్భంగా భక్తుల రాకపోకలతో గ్రామం సందడిగా మారింది.

# మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

## ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

ఆర్మూర్,ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ కాలనీ లో గల ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. విద్య యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంపొందించి సమాజాన్ని మార్చి, విద్య లేకపోతే మనుగడ లేదని అందరి హృదయాల్లో స్ఫూర్తి నింపిన మహనీయులు అన్నారు. ఆ రోజుల్లో కుల వివక్షత మత వివక్షత లింగ వివక్షతలను రూపుమాపి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన మహనీయుని ఆశయాల మేరకు మనమందరం నడిచిన నాడే ఆయనకు ఘన నివాళులు అర్పించిన వారి మైతమన్నారు. బహుజనులు రాజకీయంగా ఎదగాలన్న ఆయన ఆశయాల స్ఫూర్తిగా రాబోయే రోజులలో రాజకీయ దిశగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుండ రాంప్రసాద్, క్రాంతి, అంబాల ధర్మవీర్, సైఫ్, జగదీష్, నీలం శ్రీనివాస్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొని మహనీయులు జ్యోతిరావు పూలే కి పూలమాలవేసి నివాళులర్పించారు.

# ప్రజా ఆరోగ్యాలపై అధికారుల అవగాహన సదస్సు

## బాల్య వివాహాలు వడదెబ్బ హెచ్ పి వి టీకాలపై అవగాహన.

గాండ్లపెంట ఏప్రిల్ 11: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాండ్లపెంట ఆధ్వర్యంలో చెరువుముందర తాండలో శనివారం వైద్యాధికారి డాక్టర్ మహేశ్వర మారుతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడదెబ్బ లక్షణాలు, నివారణ చర్యలను వివరించి, సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటలలోపు లేదా సాయంత్రం 4 తర్వాతే పనులు, ప్రయాణాలు చేయాలని సూచించారు. కాటన్ దుస్తులు ధరించడం, బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు, గొడుగు, తాగునీరు తీసుకెళ్లడం అవసరమని తెలిపారు. తరచూ నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. "ఇక చాలు ఆపండి -- మేము పిల్లలం, అప్పుడే మేము తల్లులు కాను" నినాదంతో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. స్త్రీలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్వైజర్ విజయకుమారి, ఎం.ఎల్.హెచ్.పి రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు ప్రమీల, సరస్వతి, అంగనవాడి కార్యకర్త పీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్" కార్డన్ ఒ సెర్చ్ ఆపరేషన్

## కదిరి, హిందూపురం, కుటాగుళ్ళు ఎర్రగుంటపల్లి ,సిపిఐ కాలనీ ప్రాంతాలలో...

పుట్టపర్తి ఏప్రిల్ 11: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, ఐ జి పి,పర్యవేక్షణలో, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు .. ఈరోజు తెల్లవారుజామున "ఆపరేషన్ వజ్రప్రహార్" కార్యక్రమంలో భాగంగా కదిరి , హిందూపురం ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.కదిరి పట్టణంలో కుటాగుళ్ళు, ఎర్రగుంటపల్లి, కాలనీలలో కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో, కార్డన్ ఒ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీలో డీఎస్పీ కేవీ మహేష్ పర్యవేక్షణలో సిఐలు కరీం జనార్దన్ నాయుడు, సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసి అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లు మరియు డ్రగ్స్ అమ్మకదారుల నివాసాలు, లాడ్జీలు రౌడీషీటర్స్ అనుమానిత వ్యక్తుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతోపాటు సరైన పత్రాలని వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సి ఐ లు మాట్లాడుతూ ,రౌడీ షీటర్లు మరియు అనుమానిత వ్యక్తులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని డీఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 199 జయంతి వేడుకలు

ముప్కాల్.ఏప్రిల్ 11.: ముప్కాల్ మండలం నల్లూరు గ్రామంలో సర్పంచ్ బర్కం గంగాధర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల వాయిస్ ప్రెసిడెంట్ బొంబాయి రాజు, సిరిగిరి శ్రీనివాస్. పెండెం వేణు. పి గంగారం. ఫణిందర్ గౌడ్. కారోబార్ గంగాధర్. తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడాకారుల సమక్షంలో ఆత్మ డైరెక్టర్ గౌరవనీయులైన శ్రీ ముత్తాబత్తుల వెంకటరమణ గారికి అభినందన సత్కారము

అమలాపురం ఏప్రియల్:11: శనివారం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు సాకూరు గున్నేపల్లి మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన ఆత్మ డైరెక్టర్ గా ఎంపికైన సాకూరు సొసైటీ డైరెక్టర్ గౌరవనీయులైన శ్రీ ముత్తాబత్తుల వెంకటరమణ గారికి జాతీయ క్రీడాకారుల సమక్షంలో అభినందన శుభాకాంక్షలు తెలియజేసి, ముత్తాబత్తుల వెంకటరమణ గారు క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజలకు చేస్తున్న సంక్షేమ సేవా కార్యక్రమాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకోవడం వల్ల ఈ పదవులు కు కూడా వన్ని తేగలరని, రైతాంగానికి సేవ చేస్తారని పెద్దిరెడ్డి రాము తెలిపి వెంకటరమణ గారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ అభినందన ఉత్సవ కార్యక్రమంలో మేకల కిషోర్, మావుల్య గారు, ఎనమదుల పల్లంరాజు, నగబేరి కృష్ణమూర్తి, సిహెచ్. శంకర్ నారాయణ, మారే వీరేంద్ర, జే. జితేంద్ర, ఎం. గణేష్, వై. ఇందిరా, జి.దినేష్ ప్రసాద్ ఒ జాతి స్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ పాల్గొన్నారు అని కోచ్ కంకిపాడు వెంకటేశ్వరరావు తెలిపారు.

# మహాత్మా జ్యోతి బాపులే జయంతి వేడుకలు

ముప్కాల్. ఏప్రిల్ 11.: ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్ , పంచాయతీ కార్యదర్శి గౌతమి ఉప సర్పంచ్ పంతంగి మదన్, కుమార్ ,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, సి ఎ వనిత , ఎఫ్ ఎ గంగాధర్ వర్డ్ సభ్యులు బోండ్ల రవి, ముంతనోల్ల రాజు భాయి, కారోబర్ వినోద్ , యువ నేస్తం సోషల్ సర్వీస్ సంస్థ సభ్యులు నల్ల వినయ్ బదనపల్లి ప్రశాంత్,అంబేద్కర్యువజన సంఘం సభ్యులుఅశోక్, సుమన్,సంతోష్ ,కళ్యాణ్, గ్రామ ప్రజలు పాలొన్నారు

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఆదివారం - 12 - ఏప్రిల్ - 2026

# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరే లక్ష్యం

### వంజంగిపేటలో రూ. 7 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకం ప్రారంభం



ఆమదాలవలస, మహి న్యూస్, ఏప్రిల్ 11: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆముదాలవలస మండలం వంజంగిపేట గ్రామంలో రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. వంజంగిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా గ్రామస్తుల నీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మెరుగైన సౌకర్యాల ద్వారా ప్రజల ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పిరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీబీ చైర్మన్ ఎస్. సూర్యం, మండల అధ్యక్షులు నూకరాజు, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ ఎస్. దిల్లేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, మాజీ సర్పంచ్ పైడి లక్ష్మి తదితర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే మహాత్మా పూలేకు నిజమైన నివాళి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 11: సామాజిక సమానత్వం కోసం పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు విద్యావంతులు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో బీసీ భవన్ లో నిర్వహించిన పూలే 199 జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నాడు సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి, ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించిన ఘనత పూలే దంపతులకే దక్కుతుందని కొనియాడారు. సభలో మహిళల భాగస్వామ్యం అధికంగా ఉండటం శుభపరిణామమని పేర్కొన్న కలెక్టర్.. స్థానిక భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కలెక్టర్ నిధుల నుంచి తక్షణమే చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఈ భవనాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ.. విద్యావంతులైన సమాజమే పూలేకు దక్కే అసలైన గౌరవమని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.15,000 కోట్లు కేటాయించామని, కూటమి ప్రభుత్వం బీసీల కోసం రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని త్వరలో పునఃప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మత్స్యకారుల ప్రయోజనాల దృష్ట్యా వివాదాస్పద జీవో 217ను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జ్యోతిబా పూలే పాఠశాలలను 10+2 స్థాయికి పెంచామని, వసతి గృహాల్లో సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. దీనిలో భాగంగా రూ. 17.5 కోట్లతో హాస్టళ్లలో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు పనులు చేపట్టామని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్న పూలే సిద్ధాంతానికి అనుగుణంగా ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినాయక రెడ్డి, శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు పాల్గొని పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు

# సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిబా పూలే

గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11 : సామాజిక సంస్కరణల నాందికర్త, మానవహక్కుల అవిశ్రాంత పోరాట యోధుడు, సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రధాత, మహిళలు విద్యాభివృద్ధికి రూపకర్త మహాత్మా జ్యోతిబా పూలే అని ప్రజాప్రతినిధులు, అధికారులు, సంక్షేమ సంఘాల నాయకులు కొనియాడారు. శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా హిందూ కళాశాల సెంటరు మున్సిపల్ ట్రావెలర్ బంగ్లా ఆవరణలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, గల్లా మాధవి, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపిఐడీఎస్ చైర్మన్ దేగల ప్రభాకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన మహాత్మా జ్యోతిబాపూలే 200 వ జయంతి కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు , జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ యావత్తు భారత దేశ జాతి గర్వించదగ్గ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే అన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళల విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని అనాటి సమాజంలో మహిళల విద్యకు, సమసమాజ స్థాపనకు మహాత్మా జ్యోతిభా పూలే ఎనలేని కృషి చేశారన్నారు. జ్యోతిభాపూలే ఆశయాల ఆచరణ ద్వారానే వికసిత్ భారత్ సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలన చేస్తూన్నారన్నారు. రాష్ట్రంలోను పూలే అశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మహిళలకు



ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారికతకు కృషి చేస్తున్నారన్నారు. విద్య ద్వారానే ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధ్యమని మహాత్మా జ్యోతిభా పూలే ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు తమ భాధ్యతలను నిర్వర్తించాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. సమష్టి కృషి, ఐక్యత ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం కృషితో ఎదగాలన్నారు. జిల్లా బీసీ భవన్ నిర్మాణానికి, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. ఏపీ నూర్ బాషా, దూదేకుల వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షూకూర్, ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసెండెంట్ పి బసవేశ్వరరావు, వడ్డెర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మల్లిఖార్జునరావు, కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఐవి శివన్నారాయణ, రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ ఎంవీ ప్రసాద్, డీబీఆర్సీ ఎన్జీవో ఎం హేమలత, ఏపీ గౌడ ప్రజసంక్షేమ సంఘం నాయకులు జూపల్లి హనుమంతరావు గౌడ్, ఏపీ బీసీ ఎంప్లాయిస్ పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అణగారిన, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. పూలే ఆశయాలు అమలుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. జిల్లాలో బీసీ భవన్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. బీసీల్లోని అన్ని సామాజిక వర్గాల సంక్షేమ సంఘాల కార్యాలయాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. పంచవృత్తుల వారికి 50 సంవత్సరాల వయస్సు కే పింఛను అందించాలని కోరారు. పూలే కళామండలి కల్లూరి నాగేశ్వరరావు, గీతాలు ఆలపించారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మయూరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిరతనగండ్ల వాసు, సురేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్ ఏర్పాటు పై రైతులకు అవగాహన కల్పించండి

### రెవెన్యూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి



శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 11: పలాస ఎయిర్ పోర్ట్ ఏర్పాటు పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి పలాస ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50 మంది రైతులకు ఒక్కొక్క విఆర్ఓ చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విఆర్ఓలు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతుల నుండి రెవెన్యూ సమస్యలు తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ సభలు ఏర్పాటు చేసినపుడు తహసీల్దార్లు, పోలీసులకు పలు సూచనలు జారీ చేశారు. విఆర్ఓల వారీగా ఒక్కొక్క విఆర్ఓ కు ఆయా గ్రామాల్లో ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విఆర్ఓల వద్ద ఎవరికి కేటాయించిన వారి వివరాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరావు, పలాస ఆర్డీఓ ఆర్. అప్పలరాజు, డిఎస్పీ వివేకానంద, సంబంధిత మండలాల తహసీల్దార్లు, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్ లాంగ్వేజ్ తో.. బదిరులకు భరోసా

### – కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 11 : బధిరులతో మాట్లాడేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సైన్ లాంగ్వేజ్ ను అందరూ నేర్చుకుని.. మనం తోడున్నామనే భరోసాను వారికి ఇవ్వాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ సందర్భంగా చెవిటి, మూగ వారితో సంభాషణకు వీలుగా ఉండే చేతి సంజ్ఞల భాష సైన్ లాంగ్వేజ్ గోడ పత్రికను శనివారం నాడు ఆయన ఆవిష్కరించారు. ఇంగ్లీషు అక్షరాలతో పాటు, నిత్యావసరాలను తెలిపే చేతి సంజ్ఞలను పోస్టర్ రూపంలో ఏర్పాటు చేశారు.. ఇందులో ఏ నుండి జెడ్ వరకు సంజ్ఞల రూపంలో ఉంటాయి. ఇందులో ఒక్కో అక్షరాన్ని ఒక్కో ప్రముఖ వ్యక్తి తెలియపరుస్తూ పోస్టర్ ఉండగా.. "ఏ" అక్షరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలుపుతూ ఉన్న చిత్రపటాన్ని పోస్టర్ లో ఏర్పాటు చేశారు. సులభంగా నేర్చుకునే ఈ సైన్ లాంగ్వేజ్ ను ప్రజలందరూ నేర్చుకుని బదిరులకు తామున్నామనే భరోసాను అందరూ అందివ్వాలని రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ భాష నేర్చుకోవడం ద్వారా వారితో సంబంధాలు కూడా మెరుగుపడతాయని, అత్యవసర పరిస్థితుల్లో ఉపయుక్తంగా ఉంటుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలోని బదిరుల అసోసియేషన్ ప్రతినిధులు రామ్మోహన్ నాయుడు ను కలసి తమ ఇబ్బందులు తెలియజేశారు. ఉపాధి, గృహాలు, గృహాలకు లోన్లు వంటి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్ నర్మజ, ప్రతినిధులు సురేష్, దేవి, కిరణ్, ప్రసాద్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధలు వింటూ.. భరోసా కల్పిస్తూ..

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 11 : శ్రీకాకుళం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని శనివారం నాడు కేంద్ర పౌరవిమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టారు. జిల్లా నలుమూలల నుండి వినతులతో ప్రజలు రాగా.. ఓపికగా వాటిని వింటూ పరిష్కార మార్గాలను రామ్మోహన్ నాయుడు సూచించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన గ్రీవెన్స్ కార్యక్రమం మధ్యాహ్నం 2 వరకు నిర్విరామంగా కొనసాగింది. భోజన విరామం అనంతరం 3:30 గంటలకు మళ్ళీ ప్రారంభమైంది. పార్లమెంట్ సమావేశాల కారణంగా గడిచిన కొద్ది రోజులుగా హస్తినకే కేంద్ర మంత్రి పరిమితం అవ్వడంతో శనివారం నాడు చేపట్టిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు పోటెత్తారు. ఉపాధి, బదిలీలు, ప్రభుత్వ సంక్షేమం, వికలాంగుల ఇబ్బందులు.. ఇలా తమ సమస్యలను కేంద్ర మంత్రి చెంతకు ప్రజలు చేర్చారు. అవసరమైనవాటికి అక్కడికక్కడే సంబంధిత అధికారుల చెంతకు చేర్చిన రామ్మోహన్ నాయుడు.. పరిష్కార దిశగా వాటిని మళ్ళించారు. శనివారం మొత్తం ప్రజా దర్బార్ కార్యక్రమానికి రామ్మోహన్ నాయుడు కేటాయించారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే



అమరావతి, మహి న్యూస్, ఏప్రిల్ 11: భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. పూలే జయంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రతిమకు మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే, 1848 నుంచే బాలికలు, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై ఆయన చూపిన దృష్టి విశేషమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేంత వరకు నిజమైన స్వేచ్ఛ సాధ్యం కాదు అన్న పూలే సిద్ధాంతాన్ని మంత్రి ప్రస్తావిస్తూ, సమానత్వమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ దిశగా ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ సామాజిక సంస్కరణలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఉద్యమమని తెలిపారు. దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయి పూలే సేవలు అమోఘమని, ఆమె బాలికా విద్యా వికాసానికి చేసిన కృషి అపారమని అన్నారు. మహాత్మా పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో ప్రజలు నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# పూలే ఆశయాలే మా ఎజెండా

### – కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 11 : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను కూటమి సర్కారు ముందుకు తీసుకువెళ్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పొన్నాడ బ్రిడ్జి కూడలి వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే కేవలం ఒక ప్రాంతానికి, ఒక దేశానికి చెందిన వ్యక్తి కాదని.. ఆయన ఆశయాలు రెండు శతాబ్దాలుగా ప్రపంచానికి ఆధారంగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజంలో సమానత్వానికి, వెనుకబడిన తరగతుల్లో విద్య ద్వారా మార్పు కోసం ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శం అని అన్నారు. మహిళల పాఠశాలను ఆనాడే ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారానికి తెలిపారు. అనాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు.. పూలే ఆశయాలను కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ అజెండా పూలే ఆశయాలే అని స్పష్టం చేశారు. అన్ని కులాలకు కార్పొరేషన్ ద్వారా తోడ్పాటు అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఒక బీసీ అవ్వడం మనందరి అదృష్టం అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్.సి.బి.సి నేషనల్ కమీషన్ ను పార్లమెంట్ లో పాస్ చేయించి చట్టబద్ధత కల్పించడం ఎన్డీయే సర్కారు నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రజా సంఘాల ప్రతినిధులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు

గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11 : ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలకు ఉపక్రమించడం జరిగిందని ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ తనిఖీ అధికారి (రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్) జి. సునీత తెలిపారు. వివిధ దిన పత్రికలలో ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలపై శనివారం ప్రచురితమైన వార్తలపై ఆర్.ఐ.ఓ స్పందిస్తూ ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో సిబ్బంది, విద్యార్థుల నుంచి ఫీజులు సేకరించి, మోసపూరితంగా 15 మంది విద్యార్థులను జేఈఈ మెయిన్స్ కు, 43 మంది విద్యార్థులను నీట్-యూజీ 2026 కు నమోదు చేయలేదని గుర్తించడం జరిగిందని వివరించారు. ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడూ ఎక్కడా జరగలేదన్నారు. ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలలో పనిచేసే మూర్తి అనే వ్యక్తి అక్రమాలు చేసినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. తక్షణ విచారణ అనంతరం, ఆర్థిక మోసాలు, అనధికార ప్రాంగణంలో నిర్వహణ కారణంగా ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలనే ఉద్దేశంతో షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు. బాధిత విద్యార్థులు, తల్లిదండ్రులు ఇప్పటికే కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేశారని తెలిపారు. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందన్నారు. మోసానికి పాల్పడి నకిలీ హాల్ టికెట్లు జారీ చేసిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. విచారణ నివేదికను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (బీఐఈఏపీ) కార్యదర్శికి సమర్పించామని, కార్యదర్శి వెంటనే ఉన్నత విద్య కమిషనర్ జోక్యం చేసుకోవాలని ఆదేశించారని చెప్పారు. ఉన్నత విద్యా కమిషనర్ (ఎన్టీఏ నోడల్ ఆఫీసర్) ఏప్రిల్ 10వ తేదీన ఎన్టీఏ డైరెక్టర్ జనరల్‌కు డి.ఓ. లేఖ పంపించి, 43 మంది నిర్దోషి నీట్-యూజీ విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు ప్రత్యేక అనుమతి/లేట్ రిజిస్ట్రేషన్ విండో ఇవ్వాలని అధికారికంగా అభ్యర్థించారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా వ్యాప్తంగా అనధికార కళాశాలలపై తనిఖీలు మరింత కఠినతరం చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

# కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతి బా పూలే



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11 : అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతి బా పూలే అని జిల్లా కలెక్టర్ సి.యం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా కలక్టరేట్ లోని వీసీ హాల్ లో మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ సి.యం సాయికాంత్ వర్మ , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలే ఆలోచన విధానం నేటి విద్యావ్యవస్థ బలోపేతం చేయడానికి, బాలికా విద్య పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టడానికి దోహదం చేశాయన్నారు. సమాజంలో దురాగతాలను రూపుమపుటకు బాటలు వేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్




గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11 :- ప్రపంచ క్వాంటమ్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14వ తేదీన దేశంలోనే తొలి క్వాంటమ్ హార్డ్ వేర్ టెస్ట్ బెడ్ లు అమరావతి లోని ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ, విజయవాడ లోని మేధా టవర్స్ లో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా అమరావతిలోని ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ విక్రమ్ సారాభాయ్ బ్లాక్ లో క్వాంటమ్ హార్డ్ వేర్ టెస్ట్ బెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి 14వ తేదీన హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను శనివారము జిల్లా కలెక్టర్ సి.ఎం సాయికాంత్ వర్మ , జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, సీ.ఆర్.డీ.ఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, డీటీసీ సీతారామిరెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, మంగళగిరి తహసీల్దార్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కరణలో మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### – జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల ఐక్యవేదిక నాయకులు.



విజయనగరం, మహి న్యూస్, ఏప్రిల్ 11: జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు చోడి ఆదినారాయణ, లాయర్ షాజహాన్, టీవీ దుర్గారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. విద్యా వికాసానికి, అనగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక వివక్షతకు, సమసమాజం నిర్మాణానికి తన జీవితాంతం అలుపు ఎరగని పోరాటం చేసిన మహాయోధుడిఅని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించిన మహోన్నత వ్యక్తిఅని అన్నారు. అంటరానితనం, వివక్షతకు, వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన మహా మనిషిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీసీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలు మార్గదర్శకం



రాజమహేంద్రవరం, మహి న్యూస్, ఏప్రిల్ 11: సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలు మార్గదర్శకమని పలువురు వక్తలు అన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువులో జయహో బిసి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంటిబాబు మాట్లాడుతూ పూలే జీవిత విశేషాలను, ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తు చేశారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే సామాజిక సంస్కర్తగా, రచయితగా విశేష కీర్తి పొందారన్నారు. కులవ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యకు బాటలు వేశారని... మహిళల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. 1873లో పూలే సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి అణగారిన వర్గాల సమాన హక్కుల కోసం పోరాటం చేశారని... సమానత్వం, న్యాయం అనే విలువలను సమాజానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో భీమన వెంకటేశ్వర గౌడ్, తణుకు నాగేశ్వరరావు, మట్ట శ్రీను, గంగి రాముడు, ఆశపు నాగేంద్ర, పి. వెంకటేశ్వరరావు, మట్ట చంటిబాబు, ఏసు, బుడ్డిగ అర్జున్ రావు, పలివెల నాగేశ్వరరావు, మారిశెట్టి శివన్నారాయణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఆదివారం - 12 - ఏప్రిల్ - 2026

# తిరుచానూరులో బీజేపీ నేత పుష్పరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



తిరుపతి రూరల్,మహి న్యూస్ ఏప్రిల్ 11: వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరియు ఎంఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద, (స్ప్రింగ్స్ హోటల్ సమీపంలో చలివేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకుడు, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఆర్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బీజేపీ మహిళా నేత పుష్పరెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేసవి



కాలంలో ప్రజలకు తాగునీరు, చల్లని పానీయాలు అందించడం ద్వారా సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని సూచించారు. బీజేపీ సీనియర్ నాయకుడు అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ, పవిత్రమైన శ్రీవారి చెంత సేవ చేస్తున్న భానుప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఈ కేంద్రం ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. చలివేంద్రం ద్వారా పాదచారులు, ప్రయాణికులు, స్థానికులకు ఉపశమనం కలుగుతుందని ట్రస్టు చైర్మన్ మునిరామ్ రెడ్డి తెలిపారు. బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం పార్టీతో కలిసి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సుభకర్, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు అవిలాల శ్రీధర్, కాయం హరినాథరెడ్డి, తిరుచానూరు నాయకులు వెంకటేష్, శంకర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, భూపాల ఆచారి, ఇంద్రా రెడ్డి, ప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి పూలే

## నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపి వారి అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు.శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ఇంటింటి చెత్త సేకరణకు 20 వాహనాల ప్రారంభం



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత ఇస్తూ నగరంలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఎన్ఆర్ పేటలోని నగరపాలక కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలి విడతలో 20 వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి శానిటేషన్ మైక్రో పాకెట్ పరిధిలో సిబ్బంది వివరాలు



అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. రహదారులు, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతు ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం (మహి న్యూస్ ఏప్రిల్ 11): జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రావులపాలెంలో కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రౌతు ఈశ్వరరావు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీ కార్యాలయం ముందు స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా రౌతు ఈశ్వరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వెనకబడ్డ వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు నిరుపేద కుటుంబాలకు వారు అత్యున్నత స్థితికి ఎదిగేలా ఎన్నో సంఘ సేవలు నిర్వహించారు ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా రౌతు ఈశ్వరరావు.

## కొత్తపేటలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మహి న్యూస్ ఏప్రిల్ 11): సామాజిక సంస్కర్త, తొలి ఉద్యమకారుడు, నవయుగ వైతాళికుడు, మహాత్మా జ్యోతి రావు పూలే గారి జయంతి వేడుకలను కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ≈ా దీజ కన్వెన్షన్ హాల్ వద్ద కొత్తపేట మండల శెట్టిబలిజ సంఘం (పెద్దలు) మరియు యువ శెట్టిబలిజ సంఘం (యువత) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా సంఘ సభ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు మాట్లాడారు. సమాజంలో ఉన్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి, తన భార్య సావిత్రి బాయ్ పూలే సహకారంతో దేశంలోనే తొలి బాలికల పాఠశాలలను స్థాపించిన మహనీయుడు అని తెలిపారు.దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అలాగే రైతుల సమస్యలపై గళమెత్తి, సామాజిక సమానత్వం కోసం సత్యసోధక్ సంస్థను స్థాపించి సమాజంలో అవగాహన కల్పించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. కుల వివక్షకు, అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు శీలం కొండబాబు,సంఘ గౌరవ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారులు ముషిని వెంకట రమణ,కొత్తపేట మండల బీసీ చైతన్య వేదిక అధ్యక్షుడు కదలి పార్థసారథి, కొత్తపేట మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కదలి బీమా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోగి గని రాజు, కొప్పిశెట్టి శ్రీరామ్, కుదుపూడి నాగ,శీలం సూర్య చంద్రరావు,కేతా సతీష్,శీలం శ్రీనివాసరావు,మట్టా పండు,గుబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ పొంది గ్రామాలను అభివృద్ధి చేయాలి

చిత్తూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11: జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ పొంది గ్రామాలను అభివృద్ధి చేయాలి అని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ - నిర్డీపీఆర్ బృందంచే క్షేత్రస్థాయి పరిశీలన - ప్రిన్సిపల్, డీపీఆర్సీ , ప్రతినిధి బృందం సభ్యుడుసంతోష్ కుమార్ సిన్హా పేర్కొన్నారు, శనివారం జడ్పీ కార్యాలయంలోభారత ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ (మోపీఆర్), జాతీయ పంచాయతీ అవార్డుల కింద ప్రత్యేక కేటగిరీ అవార్డులు 2026 (అప్రైజల్ ఇయర్ 2024-25) కోసం క్షేత్రస్థాయి పరిశీలనకు షార్ట్‌లిస్ట్ చేయబడిన గ్రామ పంచాయతీలు/సంస్థల జాబితాను తెలియజేస్తూ, క్షేత్రస్థాయి సందర్శనల కోసం బృంద ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి, ప్రత్యేక కేటగిరీ అవార్డులు 2026 కింద క్షేత్రస్థాయి పరిశీలన కోసం జిల్లాలో కమిటీ బృందంల ఐరాల మండలం, జడ్పీలో వివిధ పంచాయతీలలో పనితీరు అభివృద్ధిపై వివిధ ఛాయా చిత్రప్రదర్శనను కమిటీ బృందం తిలకించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అంజన్ కుమార్ భంజా, అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్, హైదరాబాద్. జెడ్పి సీఈవో రవికుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం సీనియర్ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు, అనంతరం జడ్పీ సమావేశం మందిరంలో, ఎమ్ఓటీ /టిఓటీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్ఓపిఆర్ టీం సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బృంద ప్రతినిధిసంతోష్ కుమార్ సిన్హా, డిప్యూటీ డైరెక్టర్, మాట్లాడుతూ జిల్లాలో డీపీఆర్సీ చిత్తూరు పంచాయత్ క్షమత నిర్మాణ సర్వోత్తమ్ సంస్థాన్ పురస్కార్ అవార్డు కొరకు, గ్రామ పంచాయతీలలోఆత్మ నిర్భర్ స్పెషల్ పంచాయత్ అవార్డు ఈ క్రింది గ్రామ పంచాయతీలు/సంస్థలు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి మరియు క్షేత్రస్థాయి కార్యక్రమాలు ఎలా అమలు చేస్తున్నారో పరిశీలించడానికి ఈరోజు రావడం జరిగిందని తెలిపారు గ్రామాలలో సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ప్రతీ గ్రామ పంచాయతీ చూడచక్కనిగ్రామపంచాయతీలుగా రూపొందించాలన్నారు డాక్టర్ అంజన్ కుమార్ భంజా, మాట్లాడుతూఅన్ని గ్రామ పంచాయతీల యందు పీఆర్ వన్ యాప్ ద్వారా ప్రస్తుతము జరిగే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలైన క్లోరినేషన్, మురుగునీటి కాలువలు శుభ్రం చేయుట, గార్బేజ్ హీప్స్ క్లియర్ చేయడము మొదలైన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించి సంబంధిత ఫోటోలు అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

## విద్యతో నే సమాజ మార్పు సాధ్యం

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్11 :- జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం , విద్యతోనే సమాజ మార్పు సాధ్యం మని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పూలే జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం నగరంలోని జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా బిర్లా గేట్ సర్కిల్లో జ్యోతి రావు పూలే విగ్రహానికి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి, బి.సి, వివిధ సంఘ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి , అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన పూలే వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని కోరారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరుగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో



చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు.కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే గారు 1890 వరకు సమాజ హితానికి నిరంతరం కృషి చేస్తూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం గొప్ప పోరాటం సాగించారని తెలిపారు. మహిళలపై ఉన్న వివక్షను తొలగించడానికి, వారికి విద్యాబోధన అందించేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేసుకున్నప్పటికీ తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి, ఆమె ద్వారా సమాజంలోని మహిళలకు విద్య అందించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అప్పటి కాలంలో బిసి మరియు నిమ్నజాతులలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేదని, ఆ పరిస్థితిని మార్చేందుకు పూలే గారు విశేష కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్షత వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతం మాత్రమే ఉండగా, మహిళల అక్షరాస్యత 37 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 150 సంవత్సరాల క్రితం ప్రారంభమైన విద్యా ఉద్యమం ఉన్నప్పటికీ, ఇప్పటికీ సమాజంలో పూర్తిస్థాయి మార్పు రావాల్సి ఉందని సూచించారు. ప్రత్యేకంగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇంకా బాల్య వివాహాలు, అక్షరాస్యత లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, వీటిని నిర్మూలించడానికి స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా గతంలో వితంతువులకు విద్యను అందించడం ద్వారా సమాజంలో గౌరవం కల్పించాలనే పూలే ఆశయాన్ని నేటి తరము కొనసాగించాలని తెలిపారు. బాల్య వయస్సులో వివాహాలు చేయకుండా, పిల్లలకు మంచి విద్య అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిని ప్రసూన మాట్లాడుతూ... ఎంపీ నాగరాజు కేటాయించిన కోటి రూపాయల నిధులతో జిల్లాలోని 20 బీసీ హాస్టల్లో మరమ్మత్తులు చేయించగలిగామని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ...జిల్లాలో బీసీలకు ఉన్న సమస్యలను నాయకులందరూ కలిసి ఒక పద్ధతి ప్రకారం పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. వారికి సరియైన విద్య అందించడం , బాల్య వివాహాలను అరికట్టడం మరియు వారి అభివృద్ధికి బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు జ్యోతిబాపూలే వేషధారుడు అరవింద్ అందరినీ ఆకర్శించాడు. బిసి పాఠశాల విద్యార్థినులు జ్యోతి బా పూలే పై ప్రదర్శించిన నృత్య రూపకం సభికుల ను ఆకర్శించింది. ఈ సమావేశం లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్ , జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , బి సి నాయకులు నక్కమిట్టల శ్రీనివాసులు , కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మా , డైరెక్టర్ లు కురువ కార్పొరేషన్ పర్ల శ్రీను,వాల్మీకి కార్పొరేషన్ మంజునాథ్, నాయీ కార్పొరేషన్ విజయకుమార్, నాయకులు మురళి, రెడ్డి పోగు రాజకుమార్, రామకృష్ణ, వడ్డెర సంఘం చంద్రిక, శకుంతలమ్మ , ఉల్చాల లక్ష్మీనారాయణ , ధనుంజయ ఆచార్య , బీజేపీ లక్ష్మీకాంతన్న , శాలివాహన సంఘం నాగన్న , మురళి, బాలసంజన్న, వాడాల నాగరాజు, బిసి సంఘం కన్వినర్ నాగేష్ ,శాలివాహన మధు,మొదలగు సంఘాల నాయకులు సభను ఉద్దేశించి పూలే గురించి ప్రసంగించి పాల్గొన్నారు.

# మోరి లింగమ్మ చెరువు, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి



రాజోలు/మోరి, మహి న్యూస్ ఏప్రిల్ 11: సఖినేటిపల్లి మండలం, మోరి లింగమ్మ చెరువు, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహాత్మా జ్యోతి రావు పూలే త్యాగాలను గుర్తు చేసుకున్నారు.వెనుకబడిన వర్గాలకు, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని కొనియాడారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ పూలే ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని పిలుపు నిచ్చారు. ఈ





కార్యక్రమంలో కదలి వెంకటరత్నం శెట్టి బలిజ సంఘం మాజీ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, కదలి రాంబాబు మోరి వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్, చెల్లుబోయిన రాంబాబు,సఖినేటిపల్లి మండల శెట్టిబలిజ సంఘ ప్రెసిడెంట్, చెల్లుబోయిన నాగరాజు రెడ్డి, మోరి శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ అలాగే గుబ్బల వెంకటేశ్వరరావు, కదలి శివకుమార్ శెట్టిబలిజ యువ నాయకులు..కదలి పెద్దిరాజు, గుబ్బల నాగేశ్వరరావు, గుబ్బల సూరి ప్రకాష్ రావు, చెల్లుబోయిన భాస్కరరావు, పాటి చంద్రరావు, పిచ్చెట్టి వెంకటేశ్వరరావు, కదలి వంశీ, బొక్క వీరస్వామి,పాటి వెంకటేశ్వర్లు, చెల్లుబోయిన తులసిరావు,అంచూరి సూరి నారాయణ, అంచూరి సుబ్బారావు, కుడిపూడి మహాలక్ష్మి, కముజు రామకోటి,కముజు సత్యనారాయణ, కదలి సురేష్ మొదలగు సీనియర్ నాయకులు మరియు శెట్టిబలిజ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాజోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



రాజోలు, మహి న్యూస్, ఏప్రిల్ 11: దేశంలో తొలితరం సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజోలు ఎంపీపీ కదలి శ్రీ దుర్గ, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ తదితరులు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలోకానికి అక్షర లోకాన్ని చూపించి మహిళా జ్యోతులుగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా రాజోలు ఎంపీపీ శ్రీదుర్గ, డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజోలు వైస్ ఇంటిపల్లి ఆనందరాజు, ఏఓఎమ్ సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు యాండ్ర దొరబాబు, కాండ్రేగుల సత్యనారాయణ, క్లస్టర్ 8 ఇంచార్జ్ కదలి మోహన్,కుడిపూడి శివ మణి, సుధీర్, మండల అధికారులు,రెవిన్యూ సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మగటపల్లిలో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా/మగటపల్లి, మహి న్యూస్,ఏప్రిల్ 11: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడ్డ మహనీయుడు, ప్రముఖ సంఘసంస్కర్త స్వర్గీయ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా మగటపల్లిలో కట్టా ఏడుకొండలు ఆధ్వర్యంలో శెట్టిబలిజ పెద్దలు ఘనంగా నిర్వహించారు.స్వర్గీయ జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి సమాజంలోని అసమానతలను మూఢనమ్మకాలను రూపుమాపడానికి ఆ మహనీయుడు చేసిన కృషి ఫలాలు నేటి సమాజం అనుభవిస్తుందని వారి త్యాగాలను నేటి యువత గుర్తెరిగి వారి అడుగుజాడలలో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా రాజు, కట్టా సత్యనారాయణ, కట్టా ధర్మరాజు, కట్టా వెంకట్రావు, బొంతు సత్యనారాయణ, సర్వేశ్వరరావు, శ్రీరామ్మూర్తి తదితర గ్రామ పెద్దలు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# విజ్ఞాన విహార యాత్ర పోటీల విజేతలకు ప్రశంసా పత్రాల ప్రదానం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మహి న్యూస్ ఏప్రిల్ 11): ప్రియదర్శిని బాలవిహార్ నిర్వహించిన ఒక రోజు విజ్ఞాన విహార యాత్ర విద్యార్థినీ విద్యార్థులలో ఎన్నెన్నో మధుర స్మృతులను, మిత్ర అనుబంధాలను, విద్యా సంబంధ జ్ఞాపకాలను, విజ్ఞాన దాయక అనుభూతులను, తార్కిక భావాల అవగాహనను, విలువైన సాంఘిక అనుభవాలను, అనిర్వచనీయమైన భక్తి పారవశ్యాలను,సమష్టి ప్రయాణ నైపుణ్యాలను,ఇంకా మాటలలో చెప్పలేని ఎన్నెన్నో ఆనందాలను, సంతోషాలను నింపిందని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. 23-11-25న నిర్వహించిన విజ్ఞాన విహార యాత్ర అనంతర యాత్రలో పిల్లలు చూసిన అన్ని అంశాలపై సబ్జెక్టు టీచర్లు డీజీ క్లాసులో ప్రత్యేక బోధనా తరగతులు నిర్వహించారు. ముఖ్యంగా రాజమండ్రి సైన్స్ సెంటర్, కాకినాడ ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం పై ప్రత్యేక తరగతులు చెప్పాల్సిన అవసరం ఉందని టీచర్లు భావించారు. యాత్రలో వాటిని చూస్తున్నప్పుడు తమకు కలిగిన అనేక సందేహాలను ఈ తరగతులు నివృత్తి చేశాయని పిల్లలు అన్నారు. ఈ పాఠాలు యాత్రకు రాని పిల్లలలో కూడా ఎంతో విజ్ఞానాన్ని నింపాయని కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ అన్నారు. ప్రత్యేక తరగతుల అనంతరం యాత్రలో పాల్గొన్న పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వ, మెమరీ పోటీలు జరిపామని, కొందరు తెలుగులోనూ, కొందరు ఇంగ్లీషులోనూ ఈ పోటీలలో పాల్గొన్నారని, విజేతలకు ఈరోజున (11-4-26) సర్టిఫికెట్స్ ప్రదానం చేసామనీ ఆయన అన్నారు. ఇది విజ్ఞాన విహార యాత్ర కాబట్టి పిల్లలకు వాళ్ళకు నచ్చిన భాషను ఎంచుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. పిల్లలు చెప్పిన వక్తృత్వం, రాసిన వ్యాస రచనలు, మెమరీ పేపర్స్ ఌ చార్ట్స్ గమనిస్తే వారిలోని సృజనాత్మకతలు ఎంత చక్కటి స్థాయిలలో ఉన్నాయో తెలుస్తుందనీ, కేవలం పిల్లలను యాత్రలకు తీసుకుని వెళ్ళడమే కాకుండా ఆ తర్వాత వారికి ఇలా పోటీలు నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని, ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను కరస్పాండెంట్ బుద్ధ చంద్ర దేవ్ అభినందించారు. ఈ యాత్రలో 55మంది పిల్లలతో బాటు సోషల్ టీచర్ ఏ ఎస్ ఆర్ మూర్తి, ఫిజిక్స్ టీచర్ ఇందుభార్గవి, బయాలజీ టీచర్ అనూష, తెలుగు టీచర్ నాని కుమారి, స్కూల్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య, కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ పాల్గొన్నారు.





## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



తిరుపతి , మహి న్యూస్,ఏప్రిల్ 11: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన మహాత్మ పూలే జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కాలనీలో ఏర్పాటు చేసిన మహాత్మ పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. వారి విద్యా విస్తరణ, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటిసుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్ మస్తాన్,బిజెపి సీనియర్ నాయకులు మెట్టపల్లి బ్రహ్మానందం నరసింహారెడ్డి, తెలుగుదేశం నాయకులు చిత్రప హనుమంతరావు, తులసి రామ్ నాయుడు, ఎల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు 8 వ పోషక్ పక్వాడ 2026 కార్యక్రమం



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం ఏప్రిల్ 11.మహి న్యూస్,: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలైన మొగిలిమిట్టూరు కాటప్ప గారి పల్లి గ్రామాల్లో ఎనిమిదవ పోషక్ పక్వాడ 2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సిడిపిఓ వినీత శ్రీ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషక ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని తెలియజేశారు. పౌష్టికాహారాన్ని తిందాం - ఆరోగ్యంగా ఉందాం అని పిల్లలకు తెలియజేశారు. మంచి పోషకాలు కలిగిన ఆహారాలను తయారుచేసే వంటల పోటీలను నిర్వహించారు. తల్లులతో పాటు తండ్రులు కూడా (మగవారు ) ఈ వంటల పోటీలలో పాల్గొన్నారు. వాటి విలువలపై అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్లు బి పహమీద బేగం, అంగన్వాడి కార్యకర్తలు జి.రత్నమ్మ,టీ. సుజాత పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సభ్యులు సంతోష్ కుమార్ సిన్హా



చిత్తూరు జిల్లా/ కాణిపాకం ఏప్రిల్ 11.మహి న్యూస్,: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని శనివారం కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సభ్యులు సంతోష్ కుమార్ సిన్హా దర్శించుకున్నారు. వీరితోపాటు డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ భంజ , ప్రొఫెసర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్, చిత్తూరు డిపిఓ సుధాకర్ రావు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, ఐరాల ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, కాణిపాకం పంచాయతీ అధికారి ప్రమీల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల నిర్ణయాలు తీసుకుంటాం సంయమనం పాటించండి: స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్



తిరుపతి, మహి న్యూస్,ఏప్రిల్ 11: టీటీడీ యాజమాన్యంతో తాము జరుపుతున్న చర్చలు త్వరలో ఫలవంతమవుతాయని, అప్పటివరకు సంయమనంతో వేచి ఉండాలని, స్విమ్స్ యాజమాన్యానికి సహకరించాలని స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరం వద్దకు డైరెక్టర్ విచ్చేసి కార్మికులతో సంభాషించారు. స్విమ్స్ కార్మికులు చేపట్టిన ఉద్యమం పట్ల టీటీడీ ఈఓ సానుకూలంగా ఉన్నారని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇవన్నీ కొద్ది రోజుల్లోనే కొలిక్కి వస్తాయని, కార్మికులకు త్వరలోనే తీపి కబురు అందుతుందని డైరెక్టర్ ప్రకటించారు. శనివారం నాటికి కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు 44వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ జవహర్ సమక్షంలో టీటీడీ ఉన్నతాధికారులు, స్విమ్స్ యాజమాన్యం సంయుక్తంగా సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చాయి. శుక్రవారం జరిగిన చర్చల వివరాలను శనివారం ఉదయం శిబిరం వద్దకు వచ్చి డైరెక్టర్ ఆర్ వి కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి వేగంగా కృషి చేయాలని కోరారు. అప్పటివరకు రిలే నిరాహార దీక్షలు శాంతియుతంగా కొనసాగుతాయని, విధులకు ఆటంకం కలిగించకుండా ఆందోళన చేస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి, సిఐటియు నగర ఉపాధ్యక్షుడు కే వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షుడు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, జనార్ధన్, పి వెంకటేష్, మునేంద్ర, బి వెంకటేష్, జయమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

చిత్తూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11 : - మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


### -ఈనెల 13వ తేదీన సోమవారం

వెదురు కుప్పం మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వెదురు కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలోని ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా జిల్లా మాజీ సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు జన్మదిన వేడుకలు.

### కోకా ప్రకాష్ నాయుడును గజమాలతో సత్కరించి జన్మదిన వేడుకలు తెలియజేసిన పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్.

చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం ఏప్రిల్ 11. : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం 170 గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జిల్లా మాజీ సర్పంచుల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్



నాయుడు 59 వ జన్మదిన వేడుకలు పూతలపట్టు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించారు. 170 గొల్లపల్లి



పంచాయతీని అభివృద్ధి దిశగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినట్లు, గ్రామానికి కావలసినటువంటి నీటి సౌకర్యాలు,రోడ్లు, ఇతరత్రా కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం కృషి చేస్తూ ప్రజల కోసం పోరాడిన వ్యక్తి కోకా ప్రకాష్ నాయుడు అని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలిపారు. బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు ఎన్ పీ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ, 170 గొల్లపల్లి పంచాయతీని ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని చవిచూడని వ్యక్తి కోకా ప్రకాష్ నాయుడు అని తెలిపారు. తన 59వ జన్మదినం సందర్భంగా మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆ యొక్క భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని కోకా ప్రకాష్ నాయుడు ని దీవించారు. ఒక గ్రామస్థాయిలో ఇలాంటి పుట్టినరోజు జరుపుకోవడం తెలుగుదేశం పార్టీకి గర్వ కారణమని ఎన్ పీ జయప్రకాష్ నాయుడు తెలిపారు. మాజీ సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ, తన ప్రాణం ఉన్నంతవరకు గ్రామానికి తన సేవలు ఎప్పటికీ ఉంటాయని తమ గ్రామంలోని కుటుంబాల వారికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పీ ధరణి ప్రసాద్, కార్యదర్శి జనార్దన్ గౌడ్, మండల మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎన్ పీ జయచంద్ర నాయుడు, కోదండ యాదవ్, బంగారు మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జి మోహన్ నాయుడు, వాసుదేవ నాయుడు, రమణ, రమేష్ నాయుడు, గిరిధర్, రాగిమానుపెంట బాలకృష్ణ నాయుడు, నాగరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు జనసేన కూటమి పార్టీ నాయకులు, మహిళలు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యా జ్యోతి వెలిగించిన మహాత్మా జ్యోతిబా పూలే

### టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

### మహిళల గౌరవానికి బాల్యం నుంచే విలువల బోధన అవసరం : జిల్లా అదనపు న్యాయమూర్తి జస్టిస్ జి.అర్చన

### ఘనంగా 199వ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడి

తిరుపతి, మహి న్యూస్, ఏప్రిల్ 11: మానవ సమాజాన్ని



సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి



తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, తన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. “గులాం గిరి” వంటి రచనల ద్వారా సామాజిక స్వేచ్ఛకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. మహిళల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన కృషి విశేషమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి. అర్చన మాట్లాడుతూ, విద్యా జ్యోతి వెలిగించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. నేటి



పరిస్థితుల్లో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడానికి బాల్యం నుంచే సరైన విలువలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏపీ సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీ కె.వి. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వివక్షను తొలగించడానికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మహతి కళాక్షేత్రంలో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో (సంక్షేమం) ఏ. ఆనందరాజు, డా. ఎన్. భీమన్న, మెడికల్ ఆఫీసర్ కుసుమ కుమారి తదితరులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సామాజిక సంస్కర్త

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు

### మహిళా సాధికారతకు జ్యోతిబాపూలే పునాది వేశారు : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

తిరుపతి,మహి న్యూస్ ,ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని, ఆయన ఉన్నత ఆశయాలు, ఆలోచనల దిశగా ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా జాయింట్ కలెక్టర్



ఆర్.గోవిందరావు తెలిపారు. శనివారం ఉదయం మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలేజీ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ మంత్రి పరసా రత్నంతో కలిసి జాయింట్ కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జ్యోతిబాపూలే ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చి సమాజం



మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జ్యోతిబాపూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

### మహిళా విద్యకు ఆద్యుడు

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, దేశానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిన మహనీయుడని, 'మహాత్మా' అని బిరుదు పొందిన తొలి వ్యక్తి ఆయనేనని గుర్తు చేశారు. మహిళలు చదువుకోవాలనే సంకల్పంతో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేసి, తన సతీమణి సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా నియమించి స్త్రీ విద్యకు బాటలు వేశారని తెలిపారు.

### మహిళా రిజర్వేషన్లపై హర్షం

జ్యోతిబాపూలే స్ఫూర్తితోనే ప్రధాని మోదీ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు తెలుపుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ జ్యోతి పూలే

### జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్

చిత్తూరు, మహి న్యూస్, ఏప్రిల్ 11: దాదాపు 200 సంవత్సరాల క్రితమే సమాజంలోని అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం కృషి చేసి సమ సమాజ స్థాపనకు పాటుపడిన జ్యోతిబాపూలే భావితరాలకు ఆదర్శంగా నిలిచిపోతారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు, శనివారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలోపూలే 200 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు మునుపు జాయింట్ కలెక్టర్ పి.సి.ఆర్ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జరిగిన వేడుకలలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రెసిడెంట్ షణ్ముఖ రెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ చైర్మన్ షణ్ముగం, బీసీ అధికారి రబ్బానీ భాష తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అప్పటి సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, మూఢనమ్మకాలు రూపు మాపడానికి విశేష కృషి చేసిన ఘనత పూలే కే దక్కుతుందన్నారు. అదేవిధంగా 1848 వ సంవత్సరంలో దేశంలో మొదటిసారి బాలికల పాఠశాలను తన సతీమణి సావిత్రిబాయి తో కలసి ఏర్పాటుచేసి మహిళ విద్యకు జీవం పోశారని కొనియాడారు. తన జీవితంలో ఎన్నో



ఒడిదుడుకులను ఎదుర్కొని ఆనాటి పరిస్థితులపై పోరాటం చేసి సఫలీకృతులయ్యారని తెలిపారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా పూలేను తన గురువుగా ప్రకటించుకొని ఆయన బాటలో నడిచారని తెలిపారు. అంతటి గొప్ప మహనీయున్ని భావితరాలు గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలోవన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శణ్ముగ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి సునీల్ చౌదరి, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి బీసీ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి షణ్ముగం, వడ్డెర సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దయాకర్, బీసీ నాయకులు శివకుమార్, ప్రసాద్ , గోపి, హేమావతి లావణ్య, సుమిత్ర కుసుమ, మునస్వామి, వెంకటేష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక


## ఏప్రిల్ 13వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 11:- ఈ నెల 13వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## కార్పొరేషన్ సమస్యలను సీఎం నారా చంద్రబాబు దృష్టికి తెచ్చిన కమ్మరి పార్వతమ్మ



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సవితమ్మ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ లతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ కార్పొరేషన్ కు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో కమ్మరి పార్వతమ్మ






కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిబా పూలే 200 జయంతి వేడుకలు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ నందు ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకం. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాన అవకాశాలతో సమాజ నిర్మాణం కోసం మనందరం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ తెలియజేశారు.

## మహాత్మా జ్యోతి రావు సేవలు చిరస్మరణీయం

### - ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు సేవలు చిరస్మరణీయం, చదువుతోనే సమాజ మార్పు సాధ్యమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా నగరంలోని బిర్లా గేట్ సర్కిల్ లో ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన ఆయన, అనంతరం అక్కడే నిర్వహించిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన పూలే వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు.పూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని కోరారు.బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో




మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరుగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు.కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీనాగరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్,జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు,బి సి , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఇ వి సుబ్బా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా జిల్లా పరిషత్ మినీ మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే దేశానికి చేసిన సేవలను, సామాజిక సమానత్వం కోసం వారు పడిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ.ఓ ఇ వి సుబ్బా రెడ్డి , జిల్లా ప్రజా పరిషత్ కు చెందిన ఏవోలు ,సిబ్బంది మరియు నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన - కలెక్టర్ రాజకుమారి పిలుపు

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 11:- జిల్లాలో ఈ నెల 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా మరియు శిశు అభివృద్ధి, సాధికారత శాఖలో పనిచేస్తున్న అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పోషణ్ పక్వాడా" 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని ఆమె హెచ్చరించారు. అధిక ఉప్పు, సోడియం కలిగిన ఆహారం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే జంక్ ఫుడ్ వల్ల ఖాళీ కేలరీలు అధికంగా శరీరంలో చేరి ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పీచు పదార్థాల లోపం కారణంగా జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకం వంటి ఇబ్బందులు వస్తాయని, సహజమైన పండ్లు, కూరగాయలు, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అదనపు చక్కెరలు, ప్రిజర్వేటివ్స్ ఉన్న ఆహారం పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు, ఏకాగ్రత లోపం, అతి చురుకుదనం వంటి సమస్యలకు



దారితీస్తుందని తెలిపారు. మన సంప్రదాయ ఆహారం ఆరోగ్యానికి బలమని, స్థానిక ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని ఆమె వివరించారు. చిన్నారులకు చక్కెర వినియోగాన్ని తగ్గించడం, మొబైల్ ఫోన్లు, టీవీ స్క్రీన్‌లను దూరంగా ఉంచడం అత్యంత అవసరమని చెప్పారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల నిద్రలేమి, కంటి సమస్యలు, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం, క్రమబద్ధమైన ఆటలు, కుటుంబంతో గడిపే సమయం కీలకమని పేర్కొన్నారు. ఇంటి లోపల, బయట ఆటలు ఆడేలా ప్రోత్సహించడం ద్వారా శారీరక, సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే పుస్తక పఠనం, కథలు చెప్పడం వంటి అలవాట్లు పిల్లల్లో ఊహాశక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, భాషా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ బంధాలు బలపడటమే కాకుండా సంప్రదాయాలు తదుపరి తరాలకు చేరుతాయని పేర్కొన్నారు. పిల్లల శ్రేయస్సు కోసం ఇప్పటి నుంచే సరైన నిర్ణయాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారి లీలావతి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## 111 మంది రైతులకు డీ-నోటిపై పత్రాలు - కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ

### దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 11:- జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, 22ఏ-1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ-నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్‌లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు



అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.

### పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం

జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు.

### పారదర్శకత - అవినీతి నిరోధం

డీ-నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

### రైతుల సంతృప్తి

ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

### భవిష్యత్ లక్ష్యాలు

మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి -- మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ-నోటిఫై పత్రాలు అందచేశారు.

## పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి - మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 11:- సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది








వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది" అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల పోషణ కోసం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం', అవసరమైన విద్యాసామగ్రి కోసం 'విద్యార్థి మిత్ర' పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు, కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి
### కిసాన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు సన్మానం
### డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ

కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ ఏప్రిల్ 11: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించిన అనంతరం, కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. మన పార్టీలో ఫ్రంటల్






ఆర్గనైజేషన్ లో కిసాన్ కాంగ్రెస్ ఎంతో కీలకంగా పని చేస్తావుంది. ఆ రోజు మన దేశంలో కరువు కాటకాలతో ఉన్న సమయంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుక వచ్చింది కాంగ్రెస్ పార్టీ. కిలో రూపాయి బియ్యం కానీ ఎన్నో పథకాలతో పేదవారిని ఆదుకుంటుంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే ప్రస్తుత కాలంలోనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిట్టుబాటు ధరలు లేక రైతుల సంక్షేమ పథకాలు తీసుకొచ్చేది కేవలం కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూస్తున్న రైతులకు కనీసం గిట్టుబాట్టు ధర అందకపోవడం రైతులు నష్టపోయిన పంటకు కనీసం గిట్టుబాటు ధర రాకపోవడం ఇలాంటివి కిసాన్ కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలు అద్భుతమైనవి. రైతు చట్టాన్ని తీసుకొచ్చినపుడు వాటిని మళ్ళీ వెనక్కు నెట్టెంతవరకు వరకు కిసాన్ కాంగ్రెస్ ను అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఇక్కడ కర్నూలు జిల్లాలో రైతులు ఎదురుకుంటున్న సమస్యలు కీలకంగా కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గారు వచ్చిన వెంటనే రైతుల సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడా కిసాన్ కాంగ్రెస్ విభాగం యాక్టీవ్ గా నియోజకవర్గాలలో రైతు సమస్యల పైన పోరాడాలని శనివారం ఆదర్శ రైతులకు సన్మాన కార్యక్రమం చేసుకుంటున్నాము. ఇది మంచి పరిణామం అని క్రాంతి నాయుడు తెలియజేశారు. ముందుగా ఆదర్శ రైతులైన ఏ రామకృష్ణారెడ్డి, ఉప్పల భాస్కర్ రెడ్డి, ఈ భరత్ మొదలగు రైతులకు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మల్లికార్జున యాదవ్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి వశీ భాష, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు కల్లూరుప్రభాకర్, కేశవరెడ్డి ఆసిఫ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

